# సిక్స్ ఇన్ వన్

ఆర్.యస్.హైమవతి

ఆ ఇల్లు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్టుగా అలంకరింపబడింది. ఇంటికి నాలుగు వైపులా మామిడాకుల తోరణాలు వేలాడుతున్నాయి. గుమ్మాలు పసుపుకుంకుమలతో అలంకరింపబడ్డాయి. ఇంటా బయటా ముత్యాలరాశుల్లా ముగ్గులు ముచ్చటగొలుపుతున్నాయి. ఆ ఇంట ఎటు చూసినా లక్ష్మి కళ తాండవిస్తోంది.

ఆ ఇంటి ఇల్లాలు మహాలక్ష్మమ్మ పిండి వంటల తయారీలో కూడా హడావిడిగా ఉంది. ఆ ఇంటి యజమాని రమణమూర్తిగారు పాలేరు వాళ్ళకి పనులు పురమాయిస్తూ ఇంట్లోకీ, బైటకీ హడావిడిగా తిరుగుతున్నారు.

ఆ హడావిడికి కారణం నాలుగేళ్ళ తర్వాత కొడుకు, కోడలు, మనవలు రాబోతున్నారన్న వార్త తెలియడమే! ఆ దంపతుల ఆనందానికి పట్టపగ్గాల్లేవ్.

★ ★ ★

రమణమూర్తి, మహాలక్ష్మమ్మల ఒక్కగానొక్క కొడుకు వినీత్. ఇరవై ఐదు ఎకరాల మాగాణి, రెండకరాల కొబ్బరితోట, స్వంత ఇల్లు. పాడి,పంట అన్నీ ఉన్న రమణమూర్తికి ఆ ఇల్లు, ఊరు స్వర్గం కంటే మిన్న. వినీత్ తనకి వారసుడిగా ఇల్లు, పాడిపంట చూసుకుంటూ హాయిగా దర్జాగా ఉండాలని కోరుకున్నాడు. అయితే కొడుకు వ్యవసాయం మీద కన్నా చదువుమీద ఎక్కువ ఆసక్తి కనబరచడంతో అతడిని నిరుత్సాహ పరచడం ఇష్టం లేక అతడు కోరుకున్న చదువు చదివించాడు. వినీత్ చాలా మంది యువకుల్లాగా విదేశాలకి వెళ్ళాలని అనుకున్నాడు. కానీ రమణమూర్తి కొడుక్కి హితబోధ చేశాడు.

"జన్మనిచ్చిన తల్లిదండ్రులనీ, పుట్టిపెరిగిన దేశాన్నీ వదిలి దూరతీరాలలో వెలగబెట్టేదేం ఉండదు. దూరపు కొండలు నునుపు. అంతే! అక్కడ ఉండే కష్టసుఖాలు అక్కడ ఉంటాయి. కొన్నాళ్ళు వెళ్ళి వస్తామంటూ వెళ్లిన ఎందరో అక్కడి వాతావరణానికి అలవాటుపడి వదిలి రాలేక, వస్తే ఇక్కడ సరైన ఉద్యోగాలు దొరకవని అక్కడే స్థిరపడుతున్నారు. మాకు నువ్వు ఒక్కగానొక్క కొడుకువి. నా ఆస్తికి అంతటికీ వారసుడివి. నువ్వు అస్సలు వేరొకరి కింద చేయిజాచి ఉద్యోగం చెయ్యవలసిన అవసరం ఏమీ లేదు. అయినా నువ్వేదో అదే గొప్పనుకుంటే చెయ్యి. కానీ నా మీద ఏ మాత్రం గౌరవం, ప్రేమ ఉన్నా నీ సేవలని మన దేశానికి ఉపయోగించు. పరదేశాలకి వెళ్లి వారికి ఊడిగం చెయ్యకు" అన్నారు.

తండ్రి మాట కాదనలేకపోయాడు వినీత్.

ముంబయ్‌లో ఏదో మంచి ఉద్యోగం వచ్చిందంటూ వెళ్లిపోయాడు. దేశం వదిలి వెళ్లనని తండ్రికి మాట ఇచ్చాడు. దానికే తృప్తిపడ్డారు రమణమూర్తి, మహాలక్ష్మమ్మలు. కట్నకానుకలు ఆశించకుండానే కొడుక్కి అతడికి నచ్చిన అమ్మాయితో వివాహం జరిపించారు రమణమూర్తి.పెళ్ళయ్యాక పండుగలకి, పురుళ్లకి కోడలు, కొడుకు ఎక్కువగా ఆమె పుట్టింటికే వెళ్తుండేవారు. ఎప్పుడైనా ఏ కొద్దిరోజులో తమ దగ్గరకి వచ్చేవారు. దానికే తృప్తిపడేవారు ఆ దంపతులు. మనవలు దీప్తి, దీపక్ కొంత పెద్దవాళ్లయ్యారు. మనవలకి తెలుగు నేర్పించమని రమణమూర్తి పదేపదే చెప్పడం వల్లనైతేనేం, స్వతహాగా తల్లిదండ్రులకి తెలుగంటే ఇష్టం అవడం వల్ల అయితేనేం పిల్లలకి తెలుగు ఇంట్లో నేర్పించి తెలుగు పుస్తకాలు చదివిస్తూ ఉంటారు వినీత్, విజయ. వాళ్ళు పెద్దగా పుస్తకాలు ఎక్కువగా చదవకపోయినా కార్టూన్లు చదువుతూ ఉంటారు. వారి ఊహల్లో ఉగాది పచ్చడి అంటే ఓ విషం
పదార్థమన్న ఆలోచన స్థిరపడిపోయింది. ఆ
తల్లి ఏ ఉగాదికి ఉగాది పచ్చడి చేసినా తి
తినం అని మొండికేస్తారు. ఎంత చెప్పినా
అందుకే ఇంచుమించు ప్రతీసారీ ఇంట్లో
పచ్చడి చెయ్యడమే మానేసింది విజయ.
సెలవులు లేవని వాళ్లకి సెలవు దొరికితే తనక
వులు దొరకవని ఎప్పుడూ చెప్తూ మొ
నాలుగు సంవత్సరాలు గడిపేసి ఇప్పుడు ఎ
రావడానికి ఇష్టపడి వస్తున్నారు. ఈ నాలుగ
మూడుసార్లు బొంబాయికి రమణమూర్తి, మ
క్ష్మమ్మ వెళ్ళి పదేసిరోజులు ఉండి వస్తుండేవా

కొడుకుకోడళ్ళ మీద కన్నా మనవల మీద
నాగరికత ప్రభావం చాలావరకూ ఉందని గ్ర
చారు మహాలక్ష్మమ్మ, రమణమూర్తి. ముఖ్య
ఆహారపదార్థాలు, ధరించే దుస్తులు వగైరా
యాలలో ఏ మాత్రం వారు రాజీపడరని
బాగా తెలిసింది. జీన్స్, కుర్తా పైజమాలు, మి
తప్ప మచ్చుకైనా, ముచ్చటకైనా పరికిణీ, జా
మనవరాలు వెయ్యదనీ, పిజ్జాలు, పరోటా
కేక్‌లు వగైరా తప్ప మన వంటలేవీ నచ్చవనీ గ్ర
చారు. మనవలకి ఏం వంటలు చెయ్యాలా?
మహాలక్ష్మమ్మ మహా మథనపడిపోయారు. మ
రాలు పట్టు పరికిణీ జాకెట్టు వేసుకుంటే చూడా
ఆవిడకి ఆశ. కుట్టించి ఉంచారు. కానీ దానిని
వరాలి చేత ఎలా ధరింపచేయాలా అన్నది ఆ
ఆలోచన.

★ ★ ★

"ఒసేవ్! నువ్వింకా వంటింట్లోనే కూర్చున్నా
వాళ్ళు వచ్చేశారు" అంటూ కేకపెట్టారు రమ
మూర్తి.

"ఆఁ వస్తున్నా! వస్తున్నా!" అంటూ హడా
డిగా చెయ్యి చీరకొంగుకి తుడుచుకుంట
వచ్చారు మహాలక్ష్మమ్మ. పిల్లల్ని కౌగలించుక
ముద్దు పెట్టుకుంటోందావిడ.

"ఏమిటమ్మా! మమ్మల్ని పలకరించనైనా పల
రించలేదు. వాళ్లని కౌగలించుకుని ముద్దులు కుర
స్తున్నావు?" అన్నాడు కినుకగా కొడుకు వినీత్.

"అవునురా! అసలుకన్నా వడ్డీ ముద్దు. పిల్ల
కన్నా మనవలు ముద్దు అని ఊరికే అన్నారా?
అన్నాడు రమణమూర్తి.

చాలాకాలం తర్వాత వచ్చిన పిల్లలకి మామ
తాతల ఆప్యాయతలు, విశాలమైన ఇల్లు, వాకి
తోటలు అన్నీ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి.

"మామ్మా! రేపు ఉగాది కదా! ఏం స్పెషల్
చేస్తున్నావు?" అడిగింది మనవరాలు దీప్తి.

"మామ్మా! మాకు ఏం బట్టలు కుట్టించావు?"
అడిగాడు దీపక్.

"తప్పురా! మనం మామ్మ, తాతలకి ఇవ్వాలి

వాళ్ళని మనం అడగడమా?'' అంటూ వారిం
విసీత్.

బాగుందిరా! వాళ్ళు నన్నడగకపోతే ఎవర్నడు
రు? దీపక్! నీకు ప్యాంట్ షర్ట్ కుట్టించాను.
ందో లేదో చూసుకో. దీప్తీ! నీకు పట్టుబట్టతో
పీస్ మాక్సీ కుట్టించాను. చూడు. ఎంత
ందో!'' అంటూ చూపించింది మహాలక్ష్మమ్మ.
అంతవరకూ చుడీదార్లు, జీన్స్, నైటీలు తప్ప
వంటివి చూడని దీప్తికి ఆ టూపీస్ మాక్సీ
ంది. అత్తగారు పట్టుపరికిణీ జాకెట్టుకి పెట్టిన
విని ముసిముసి నవ్వులు నవ్వుకుంది కోడలు
య. తన కూతురికి అలాంటి కొత్త పేర్లు చెప్తే
నచ్చవని, వేసుకోదని తెలిసి ఆవిడలా అన్నా
గ్రహించింది.

★ ★ ★

ఉదయం అందరూ తలంట్లు పోసుకుని కొత్త
లు కట్టుకున్నారు. మహాలక్ష్మమ్మ దేముడి దగ్గర
జ చేసి నైవేద్యం పెట్టి ముందుగా మనవలకి
సాదం ఇచ్చింది.


"మామ్మా! నువ్వు ఉగాది పచ్చడి చేశావా?
ది మాకొద్దు'' అన్నారు మనవలిద్దరూ ఏక
ఠంతో.

"అబ్బే! ఉగాది పచ్చడి ఎందుకు చేస్తానర్రా! అది బిసినాటి పచ్చడి. అది ఎవరు తింటారు? మనం అంతా ఇరవై ఒకటో శతాబ్దంలో అడుగు పెట్టాం కదా! మనం అంతా మోడ్రన్ పచ్చళ్ళు, మోడ్రన్ వంటలే చేసుకుంటాం'' అంది ఆవిడ.

"ఇదిగో! ఇది 'సిక్స్ ఇన్ వన్ స్వీట్ సూప్' ఇది ముందుగా తాగండి'' అంటూ చిన్న చిన్న కప్పుల్లో ఆ సూప్ వేసి చెంచాలు పెట్టి అందరికీ ఇచ్చింది.

అందరూ ఆహా చాలా బాగుంది అన్నారు.

"మంచి టేస్ట్ మామ్మా! మా అమ్మ ఎప్పుడూ ఈ సూప్ చెయ్యలేదే!'' అంటూ పిల్లలు ఎంతో ఇష్టంగా తాగారు. అది చూసి పెద్దవాళ్ళు ముసిముసిగా నవ్వుకున్నారు. అన్నంలో 'లెమన్ ఫ్రైడ్‌రైస్' అని చెప్పి నిమ్మకాయ పులిహోర వడ్డించింది. 'స్వీట్ పరోటా' అని చెప్పి బొబ్బట్లు వడ్డించింది. 'స్వీట్ బోండా' అంటూ బూరెలు వడ్డించింది. సాయంకాలం 'వెజిటబుల్ కేక్' అని చెప్పి మినప రొట్టె టిఫిన్‌గా పెట్టింది. అందులో నంజుకునేందుకు 'స్వీట్ కచప్' అని చెప్పి తేనె పానకం వడ్డించింది. పిల్లలు అవన్నీ ఎంతో ఇష్టంగా తినడం అందరికీ ఆనందాన్ని, ఆశ్చర్యాన్నీ కలిగించింది. అందరికీ అర్థమైంది ఏమిటంటే మన బొబ్బట్లు, పులిహోర, బూరెలు అన్నీ రుచులు నచ్చుతాయి. ఎటొచ్చీ పాత పేరులు, మన పాత వంటలు అంటే పనికి రాదు. ప్రతీదానికీ మోడ్రన్ పేర్లు ఉండాలి. అవే గొప్పని, అవే బాగుంటాయని వారి మనసుల్లో ముద్రపడిపోయింది. అది గ్రహించిన మహాలక్ష్మమ్మ పేరులు మార్చి మనవల చేత మన వంటలన్నీ చేసి పెట్టి వారి మెప్పు పొందింది.



"మామ్మా! నిన్న పొద్దున్న చేసిన 'సిక్స్ ఇన్ వన్ స్వీట్ సూప్' మళ్ళీ చెయ్యవా? చాలా బాగుంది'' అన్నారు మనవలిద్దరూ మహలక్ష్మమ్మతో.

"చెయ్యడానికి నాకు అభ్యంతరం లేదు కానీ చేసేముందు మీకు కొన్ని సంగతులు చెప్పాలని ఉంది. అవి మీరు వింటానంటే చెప్తాను. తరవాత మీరు అడిగిన స్వీట్ చేసి పెడతాను'' అంది మనవలిద్దరికేసి చూస్తూ.


"ఓ! చెప్పుమామ్మా! దానికోసం ఏం చెప్పినా వింటాం'' అన్నారు.

"అయితే వినండి. మనదేశం ఎంతో ప్రాచీనకాలంనించీ పేరు ప్రఖ్యాతులు ఉన్న దేశం. ఇప్పుడు ఇతర దేశాల వారంతా కనిపెట్టామని చెప్పుకునేవన్నీ మన పూర్వీకులు ఎప్పుడో వారి తపోశక్తితో కనుగొని ఆచరించినవే! విమానాలు ఆనాడే ఉన్నట్లు మన పురాణాలు చెపుతున్నాయి. అండాన్ని ప్రసవిస్తే నూరు ముక్కలు చేసి గాంధారి నూరుగురు పిల్లల్ని కుండలలో పెట్టి పెంచినట్లు భారతం చెప్తోంది. ఈనాడు టెస్ట్‌ట్యూబ్ బేబీలంటూ గొప్పగా చెప్పన్నారు. అయితే ఈనాడు ఆ పురాణ పవిత్ర గ్రంథాలని, ఆగ్రంథాలలోని విషయాలని నమ్మక పుక్కిటి పురాణాలంటూ కొట్టిపారేసి అమెరికావాడు చె నదే వేదమని, వాళ్ళే గొప్పవారని వారి పద్ధతులనీ, వారు వాడే పదాలనే సిం తంగా నమ్మి గుడ్డిగా అనుకరిస్తున్నారు. మనదేశంలో పుట్టి పెరిగి ఇక్కడ చ వుకుని ఇక్కడివారికి తమ చదువు ఉపయోగపడకుండా అమెరికాకో, అదీ పోతే అరబ్ కంట్రీలకి వెళ్ళి తమ సేవలను అందిస్తున్నారు. దీనికంత కారణం డబ్బు సంపాదన. మనం దేశానికి ఏం చేస్తున్నాం? ఏం చెయ్యా అని ఎవరూ ఆలోచించడం మానేసి "దేశం మాకేమిచ్చింది?'' అంటూ బ హీనులుగా ప్రవర్తిస్తున్నారు. కాలమార్పుని బట్టి ఆయా కాలాలలో దొరికేవ తప్పక తినాలన్నారు. ఉగాదికి వేపపూత పూస్తుంది. మామిడిపిందె వస్తాయి. కొత్త చింతపండు, కొత్త బెల్లం వస్తాయి. కాబట్టి అవన్నీ కలిపి పచ్చ చేసి ఆరోజు తినాలన్నారు''



## 'కల'వరం

మతిపోగొట్టే తన అందంతో జనాన్ని ఉర్రూతలూగించిన ఊర్మిళా మతోంద్కర్ ఇప్పుడు మళ్ళీ ఓ హారర్ సినిమాలో నటించనుంది. ఐ డ్రీమ్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతున్న 'నైనా' చిత్రంలో ఊర్మిళ అందర్నీ హడలగొట్టే పాత్రని ధరించింది. 'జపాన్ చిత్రరంగానికి కానుకగా ఇవ్వనున్న చిత్రమిది. ఈ పాత్రకి ఊర్మిళ అయితేనే చక్కగా సరిపోతుంది. అందుకే ఆమెని ఎంపికచేశాం. సినిమా శరవేగంగా పూర్తవుతోంది. ఈ చిత్రంలో ఊర్మిళ నటన అందర్నీ కలవరపెడుతుంది' అంటున్నారు. చూద్దాం!




"అది బాగుండదు. చేదుగా ఉంటుంది మామ్మా!''

"ఎవరు చెప్పార్రా చేదుగా ఉంటుందని?''

"పత్రికలలో కార్టూన్లు వేస్తారుగా!''

"కార్టూనిస్టులు ఏదో ఒకటి వెయ్యాలని, నవ్వు పుట్టించాలని వేస్తార మీకు నేర్పిన తెలుగు కార్టూన్ల వరకే పరిమితం కాకూడదు. ఉగాది సం ర్భంగా ప్రచురించే వ్యాసాలు కూడా చదవండి. అసలు ఉగాది పచ్చ ఎందుకు తినాలో తెలుస్తుంది''

"మరయితే నువ్వు నిన్న ఎందుకు చెయ్యలేదు మామ్మా?'' అంది దీప్తి.

"చెయ్యలేదని ఎవరు చెప్పార్రా? నిన్న మీరు తాగిన 'సిక్స్ ఇన్ వన్ స్వీట్‌సూప్ ఏమిటనుకున్నారు? ఉగాది పచ్చడే!'' అంది మహలక్ష్మమ్మ.

"ఆ! మరి అందులో వేపపువ్వు అదీ ఏమీ కనిపించలేదే!''

"మీరు అవన్నీ చూస్తే తినరని మిక్సీలో వేసేసి గ్రైండ్ చేశాను''

"అహహ్హా! చూశారా? మామ్మ మీచేత ఎంచక్కా ఎలా ఉగాది పచ్చడి తినిపించిందో? పైగా మళ్ళీ కావాలని మీచేత అడిగేలా చేసింది'' అన్నాడు వినీత్.

"మామ్మ మిమ్మల్ని బుట్టలో వేసేసింది'' అన్నారు రమణమూర్తి.

"ఏం చేదుగా లేదే!పైగా చాలా బాగుంది కూడాను'' అన్నాడు దీపక్.

"వేపపువ్వు ఎక్కువ వేస్తే చేదొస్తుంది. అదీకాక కొందరు చిన్నచిన్న మొగ్గలు, కాయలు కూడా వేసేస్తారు. అంచేత చేదుగా ఉంటుంది. పువ్వు మాత్రం కొద్దిగా వేస్తే చింతపండు, మామిడికాయ, పులుపు, వగరు, ఉప్పు, పచ్చిమిరపకారం వాటికి తోడు బెల్లం కొంచెం ఎక్కువ వేస్తే ఆ చేదు అసలు తెలియనే తెలీదు. మంచి రుచిగా ఉంటుంది. మరి ఇకనుంచీ మీ అమ్మ చేసే ఉగాది పచ్చడి తింటారా?'' అడిగింది మహలక్ష్మమ్మ.

"ఓ! అయితే ఇలాగే నువ్వు చేసినట్లు చేస్తేనే తింటాం''

"సిక్స్ ఇన్ వన్ స్వీట్‌సూప్ అన్నమాట!'' అంది విజయ.

"అవును మామ్మా! మరి నీకా పేరెలా తెలిసింది? ఎవరు చెప్పారు?'' అడిగింది దీప్తి.

"తెలిసేదిముందర్రా! అందులో ఉప్పు,కారం, చేదు, వగరు, పులుపు, తీపి ఆరురుచులు ఒకేదాంట్లో ఉన్నాయి కనుక 'సిక్స్ ఇన్ వన్' అన్నాను. తీపిగా ఉంటుంది సూప్‌లా ఉంటుంది కనుక స్వీట్‌సూప్ అన్నాను. ఆ ఇంగ్లీషు పేర్లు చెప్తేగానీ మరి మీకు నచ్చదు కదా! అమ్మ నాన్న అనడం కూడా మీకు నామోషీయె! అందుకే 'బొబ్బట్లు'కి 'స్వీట్ పరోటా' అని, నిమ్మపండు పులిహోరకి 'లెమన్ ఫ్రైడ్‌రైస్' అని, మినపరొట్టెకి 'వెజిటబుల్ కేక్' అని పేర్లు మార్చాను. బూరెలకి 'స్వీట్‌బోండా' అన్నాను. ఆ! అయితే మళ్లీ 'సిక్స్ ఇన్ వన్ స్వీట్ సూప్' చేసి పట్టుకురానా?'' అంది మహలక్ష్మమ్మ.

"ఓ!'' అన్నారంతా.

"ఆ! కాదు మామ్మా! ఉగాది పచ్చడి'' అంది దీప్తి.

"ఆ! అవును'' అన్నాడు దీపక్.

★